# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వేంకటరామానాయుడు



శుభాకాంక్షలు
పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఛైర్మన్
శ్రీ జె.కె. రెడ్డి గారికి
ప్రభుత్వ విప్
శ్రీ సి.వి శేషారెడ్డి గారికి
హృదయ పూర్వక శుభాకాంక్షలు
రొటేరియన్ డి.సి. హరిబాబు
నెల్లూరు. ఫోన్ : 3649


# నంద్యాల మరో మేహం కానున్నదా?

ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు పోటీ చేస్తున్న నంద్యాల లోక్ సభ ఎన్నిక సక్రమంగా, సజావుగా జరుగుతుందా? నామినేషన్ల పర్వం ముగిసిన తీరు చూస్తే ఈ అనుమానం వస్తోంది. నామినేషన్లు వేసేవారిని పోలీసు వర్గాలు నయానా, భయానా ఒప్పించడం, నిరాక రించిన వారిని బలవంతంగా తప్పించడం చూస్తే నంద్యాల మరో 'మేహం' అయ్యే ప్రమాదం కనిపిస్తోంది. నంద్యాల ఉపఎన్నిక బాధ్యత ఆ జిల్లా కు చెందిన కేంద్రమంత్రి కోట్ల విజయ భాస్కర రెడ్డి భుజస్కంధాలపై ఉంచారు. నంద్యాలలో ఏది జరిగినా కోట్ల కను సన్నల్లోనే జరగాలట. అక్కడ ముఖ్యమంత్రి పాత్ర నామ మాత్రమే. అయితే ఎన్నికకు కావల్సిన సకల హంగులు సమకూర్చాల్సిన బరువు మాత్రం ముఖ్యమంత్రి మోయక తప్పదు. విజయ భాస్కర రెడ్డి రాజకీయం ఎటువంటిదో అందరికీ తెలిసిందే. రాయల సీమ రాజకీయంలో 'ఓటు' ప్రజాస్వామ్యాన్ని తొలగించిన నాయకుంలో ఆయనా ఒకడు. రక్తపాతం హింసలతో కూడిన ఎన్నిక చరిత్ర కర్నూలులో ఎప్పుడూ వుంది. పివి పట్ల స్వామి భక్తి పరాయణత్వంతో అహింసను మరింత ప్రేరేపిస్తున్నారు. పివి గెలుపును గ్యారంటీ చేయడానికి ఇటు ముఖ్యమంత్రి అటు కేంద్ర మంత్రు లిరువురూ తీసుకుంటున్న అతి జాగ్రత్తలు నంద్యాలను మరొక మేహం గా మారుస్తున్నాయి. ఆళ్లగడ్డలో అప్పుడే బాంబులు పేలాయి. గ్రామాలలో ఉద్రిక్తత మొదలైంది. జీపులలో కరపత్రాల కంటే అధికంగా కత్తులు, కటార్లు కన్పిస్తున్నాయి. పోలీసులు బొమ్మల మాదిరి ఈ తతంగం చూస్తున్నారు. ఒక్కరూ నోరుమెదపడం లేదు. పోలీసు వ్యవస్థ పతనావస్థ చూడాలంటే నంద్యాలకు పోతే చాలు.

## స్వామిభక్తి పరాయణులు కొంప ముంచేట్లున్నారండోయ్ పివిగారు!

విజయ భాస్కర్ రెడ్డి, ముఖ్య మంత్రులిరువురూ ప్రదర్శిస్తున్న అత్యుత్సాహం, అతి జాగ్రత్తలు పివి కొంప ముంచేట్లున్నాయి. రక్తపాతం లేకుండా ఎన్నిక ముగుస్తుందా అన్న సందేహం కల్గుతున్నది. ఏకారణం చేతనైనా ఎన్నిక నిలిస్తే పివి పదవికి ముప్పు ఏర్పడుతుంది. రక్త పాతంతో ఎన్నిక పూర్తయినా దేశ విదేశాలలో పివి పరువు గంగలో కలుస్తుంది. ఈ నాయకులిద్దరూ కలిసి, హింసపేరు చెప్పి, కడప నుంచి పివిని నంద్యాలకు తరలించారు. ఇక్కడా అదే హింస పునరావృతమౌతున్నది. కడపలో నామినేషన్లయినా ప్రశాంతంగా జరిగాయి. నంద్యాలలో అదీ లేదు. అంత మాత్రానికి నంద్యాలలో రాజీనామా చేయించడ మెందుకు? పివి జాగ్రత్త తీసుకొని స్వామి భక్తి పరాయణు లిద్దరినీ సంయమనంతో వ్యవహరించమని ఆదేశించ కుంటే, అసలుకే కొంప మునుగు తుంది.

## వై.ఎస్.ఆశలు ఈడేరేవేనా?

దెబ్బమీద దెబ్బ తగులు తున్నా అసమ్మతి నాయకుడు వై.యస్. రాజశేఖర రెడ్డికి తెలిసి రావడం లేదు. ఉప

కొరప 8 వ పేజీలో


# శ్రీ నారాయణవనం రియల్ ఎస్టేట్

శ్రీ పద్మావతి కాలనీ, పొగతోట, నెల్లూరు.

ప్లాట్ల వివరములకు సంప్రదించండి.
శ్రీ ఐ. నవకోటి
కోణార్క్ టి.వి షాపు,
పినాకిని సూపర్ మార్కెట్
ట్రంకురోడ్, నెల్లూరు.
ఫోన్ : 27405

నెల్లూరుకు దగ్గరలో అందరికీ అందుబాటులో
అతి తక్కువ ధరకు వాయిదాల పద్ధతిలో ఇండ్ల ప్లాట్లు
నెలకు రూ. 200/- ల చొప్పున 25 నెలలు మొత్తము రూ 5000/- మాత్రమే

మొత్తం ప్లాట్లు 2800
సభ్యులు – 2800

మొదటి నెల బజాజ్ చేతక్,
పన్నెండోనెల హీరోహోండా
ఇరవై అయిదో నెల
బజాజ్ చేతక్

ప్రతినెల డ్రాలో 3 ప్లాట్లు
లక్కీ డ్రా ముగ్గురు
సభ్యులకు తీయబడును

1. పద్మావతి కాలనీ ప్లాట్లు నెల్లూరు పట్టణము కొత్తూరుకు ఉత్తరమున కలవు. 2. ప్లాట్ల విస్తీర్ణము 60 x 40 సైజు గల 33 1/3 అంకణముల ప్లాటు. వాస్తుకు అనుగుణంగా ప్రతి ప్లాటు కలదు. 3. విశాలమైన రోడ్లు, మంచినీటి వసతి, విద్యుత్, టెలిఫోన్ మరియు దేవాలయము వసతి కలదు. 4. మాకాలనీకి పడమర వైపున సింహపురి పబ్లిక్ స్కూల్ కలదు. 5. సోమశిలకు పోవు రహదారి వున్నందున బస్సు సౌకర్యము ఎల్లవేళలందు కలదు. 6. ప్లాటుకు దక్షిణవైపున 420 ఎకరముల విమానాశ్రయం కొరకు స్థల సేకరణ జరిగియున్నది.

వివములకు సంప్రదించండి.
బి. గంగాధర రెడ్డి మునిసిపల్ కౌన్సిలర్,
మేనేజింగ్ పార్ట్‌నర్, పద్మావతి కాలనీ,
పొగతోట, నెల్లూరు. ఫోన్ : 27654

# వారంలోగా షోకాజ్ నోటీసు

నెల్లూరు మునిసిపాలిటీలో అవినీతి, అధికార దుర్వినియోగం, అవకతవకలపై అధికారులు జరిపిన దర్యాప్తులో తేలిన నిజాలపై సంజాయిషీ కోరుతూ రాష్ట్రప్రభుత్వం త్వరలో నోటీసు పంపనున్నట్లు తెలుస్తున్నది. సంజాయిషీనోటీసు తయారైందని, ఒకటిరెండు రోజులలోనే అది మునిసిపల్ కార్యాలయాన్ని చేరుతుందని చెప్తున్నారు.

నిజానికి ఈ నోటీసు నాలుగు నెలల క్రితమే రావలసింది. రద్దు కాబోయే ప్రతిమునిసిపాలిటీకి ప్రభుత్వమందజేసే శ్రీముఖం వంటిదే సంజాయిషీ నోటీసు. నెల్లూరు మునిసిపాలిటీకి సంబంధించి ఈ ఆరోపణలపై స్పష్టమైన సాక్ష్యాధారాలున్నందువల్ల రద్దు తప్పించుకోవడం అంతతేలికైన విషయం కాదు. అందువల్లే నోటీసు విడుదల కాకుండా రాజకీయపరమైన వత్తిళ్లతో నెట్టుకవస్తూ వచ్చారు. కాని తెలుగుదేశం ఛైర్మన్ను కాపాడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం నగుబాట్ల పాలయ్యే విషయమని ప్రచారం జరుగుతుండడంతో ఆ ఫైలును ప్రక్కన పెట్టడం ప్రభుత్వానికి అలవికాదు.

ఇంకొక ప్రక్క ఛైర్మన్ శ్రీ టి. రమేష్‌రెడ్డి మాత్రం బింకంగా తనపై

**వేడెక్కిన నెల్లూరు మునిసిపల్ రాజకీయం**

వచ్చిన ఆరోపణల పైదర్యాప్తు నివేదికను బయటపెట్టాలని సవాల్ చేస్తున్నాడు. ఆనం వివేకానందరెడ్డి, ఎమ్మెల్యే శ్రీ జకరెడ్డి తనపై వ్యక్తిగత కక్షతో మునిసిపాలిటీ రద్దుకు వత్తిడి తెస్తున్నారన్నది రమేష్‌రెడ్డి ఆవేదన. అయితే ఆరోపణలు అసత్యాలని ఆయన ఖండించడం లేదు. ఆరు లక్షల పైగా టెలిఫోన్ బిల్లు వచ్చినప్పటికీ అది తానొక్కడే వాడింది కాదన్నది ఆయన వివరణ; 3 లక్షలతో తన గదికి చేసుకున్న ముస్తాబుకు కౌన్సిల్ ఆమోదం వుందని. "ప్రజలకోసం" పెట్టిన విందుఖర్చుకు తను భయపడాల్సిన అవసరంలేదని రమేష్‌రెడ్డి వాదన.

అవినీతి ఆరోపణలు రుజువైనట్లు అసెంబ్లీలోనే ప్రకటన వచ్చిన తర్వాత ఇంకా ఛైర్మన్ పదవిలో కొనసాగడం నైతిక ధర్మం కాదని కెవి రాఘవరెడ్డి, వాల్ల నరసింహారావు, దశరథకుమారి వగైరా కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెసీయులు ఆందోళన చేస్తున్నారు. ఛైర్మన్ను తొలగించమని హైకోర్టులో రిట్ వేస్తామని వారు బెదిరిస్తున్నారు. ఇంత రచ్చజరుగుతున్నా జకరెడ్డి మాత్రం నోరు మెదపడం లేదు. తన "సైన్యాన్ని" మాత్రం పత్రికా ప్రకటనలదండయాత్రకు వదిలి పెట్టాడు.

సంజాయిషీ నోటీసు వార్త బయటికి పొక్కడంతో, రమేష్ రెడ్డి ఆదరాబాదరా హైదరాబాదెక్స్‌ప్రెస్ ఎక్కినట్లు వార్త. అవినీతి ఆరోపణలతో పదవినుంచి దిగాల్సిరావడం ఏ యువ రాజకీయవాది భవిష్యత్‌కైనా తీరని నష్టమే. అందువల్లే ఆయన ఇంతకాలం కాంగ్రెస్ ప్రభుత్వనేతలతో సత్సంబంధాలు నెలకొల్పుకొని పదవిని పదిలం చేసుకుంటూ వస్తున్నాడు. మరొక నాలుగు నెలలు ఇదే ప్రకారం కాలక్షేపం చేయగల్గితే, గౌరవంగా పదవీకాలపరిమితి పూర్తిచేయవచ్చు. కాని ఇంత ప్రచారం జరిగిన తర్వాత, రాజకీయం ఇంత వేడెక్కిన తర్వాత ఆయన ఆశ ఎంతవరకు నెరవేరుతుందో, కాంగ్రెస్ పెద్దలు ఏ రూపంలో "శిష్యు"లను రక్షిస్తారో వేచి చూడాల్సిందే!






# పెండ్లిండ్లు

అల్లూరు వాసి, జిల్లా బోర్డు అధ్యక్షుడుగా పనిచేసిన అనాటి రాజకీయ ముఖ్యుడు కీ.శే పాణకా గోవింద రెడ్డి గారి కుమారుడు, శాసనస్యుడు, సంస్కార శీలి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి.వెంకట్రామ రెడ్డి తనయుడు గోవింద్. కావలి. విధి వంచితులై కారు ప్రమాదంలో ఒకేసారి మృత్యువాత బడిన కె. శ్రీనివాసులు రెడ్డి తనయ చరిత పరిణయం 19 వ తేది రాత్రి నెల్లూరు టి.టి.డి.లో జరిగింది.

× × ×

మద్రాసులో స్థిరపడిన నెల్లూరీయుడు, వివేకానంద కళాశాల పాలక వర్గ సభ్యుడు, రామకృష్ణ మఠంలోని స్వాములతో ఆధ్యాత్మిక చింతన చర్చలతో కాలాన్ని సార్థకం చేసుకొంటున్న స్నేహ పెన్నిధి శ్రీ కాకాణి రమణారెడ్డి కుమారుడు శ్రీనివాసుల రెడ్డి మనుమరాలు శ్రీనిడిముసిలి రాధాకృష్ణా రెడ్డి కుమార్తె స్వరూప వివాహం 18 వ తేదీన నెల్లూరు టి.టి.డి. లో జరిగింది.

బొంబాయి పోలీసు డిప్యూటి కమిషనర్‌గా ఉన్న ఐ.పి.ఎస్. అధికారి, రమణా రెడ్డి పెద్ద కుమారుడు శ్రీ కె.ఎల్. ప్రసాద్, రమణా రెడ్డి అల్లుడు-బొగ్గు గనుల ప్రావిడెంటు ఫండు ప్రాంతీయ కమిషనర్‌గా వున్న నిజాయితీ పరుడు, స్నిగ్ధ గంభీర వక్తనుడు శ్రీ పి. జయరామిరెడ్డి; బెంగుళూరు కార్పొరేటర్‌గా ఇటు కాంగ్రెస్ అటు జనతాదళ్ అభ్యర్థులపై స్వతంత్రుడుగా [illegible] విజయించి గెలవడమే కా[illegible] కర్ణాటక రాజకీయ ముఖ్యులతో స్నేహం కలిపిన తెలుగువాడు శ్రీ ఆర్. ప్రదీప్ కుమార్ రెడ్డి. ఆహూతులను సాదరంగా, ఆప్యాయంగా స్వాగతించి సత్కరించి పంపారు. ఉత్త మాటలతో కాదు ఉదయం ఉపాహారం, మధ్యాహ్నం విందు కూడా ఉండినాయి.

× × ×

గూడూరు మైకా ఎక్స్‌పోర్టరు, పారిశ్రామికుడు, నాటికి నేటికి మార్పులేని నిరాడంబర మిత్రుడు శ్రీ పూనూరు పోలారెడ్డి పుత్రుడు, న్యాయవాది సాయి కుమార్ రెడ్డి; కావలి శ్రీ కేతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పుత్రిక శ్రీలత బి. ఎస్సి వివాహం 18 వ తేదీ నెల్లూరు టౌన్ హాలులో జరిగింది.

× × ×

ముఖ్యమంత్రి నియోజక వర్గీయుడు, ఎల్.ఐ.సి. ఆత్మకూరు బ్రాంచి మేనేజరు, తండ్రి తర్వాత తండ్రి లాంటి వాడు మేనమామ అనేసూక్తి అక్షర సత్యమని రుజువు చేసిన సహృదయుడు

( కొరవ 8 పేజిలో )

# సైన్సు తృష్ణ పెంచడానికి

## సైన్సు ప్రియులంతాచేయూత నివ్వండి!

సైన్సు లేనిదే ప్రగతి లేదు. సైన్సు సహకరించనిదే దినచర్య నడవదు. సైన్సు తోడ్పాటు లేకుంటే ప్రపంచమే స్తంభించి పోతుంది. మానవాభ్యుదయానికి మూలకారక మైన సైన్సు పట్ల రేపటి పౌరులైన పిల్లలలో స్పృహ కల్గించడం, తృష్ణ రగిలించడం మన శ్రేయస్సుకోసం అవసరం. ఈ కృషిలో ఉడతా భక్తిగా మేము చేస్తున్న ప్రయత్నమే

## సైన్స్ ఫెయిర్ సావనీర్

జిల్లా సైన్సు ప్రదర్శన సందర్భంగా, జిల్లాలోని వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులను కలుపుకొని, వారి ప్రత్యక్ష సంబంధంతో "సైన్సు ఇన్ 2001" నామ కరణంతో వెలువరిస్తున్న శాస్త్ర సంకలనం ఇది. సైన్సు పట్ల విద్యార్థులలో ఆసక్తిని, అవగాహనను పెంపొందించడమే దీని ఆశయం.

మా ఈచిన్న ప్రయత్నానికి మీ అందరి సహకారం కావాలి. సావనీర్ ప్రచురణ వ్యయం భరించడానికి మీ ఆర్థిక చేయూతకావాలి. సైన్సు ప్రియు లిచ్చే విరాళాలు, ప్రకటనలతోనే ఈ ప్రచురణ సాధ్యమౌతుంది.

ప్రకటనల రేట్లు : **ఫుల్ పేజీ రూ 1000 లు హాఫ్ పేజి రూ 500 లు ప్రకటనలు**

పంపవలసిన చిరునామా: రాధాకృష్ణారెడ్డి, కన్వీనర్, జిల్లా సైన్సు ఫెయిర్, డిసిఆర్ జెడ్‌పిపి హైస్కూలు, దర్గామిట్ట, నెల్లూరు– 524 004.

# సురభి నాటకాలు

# సమ్మోహన పరచాయి!

నాటక రంగంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన సురభి కళాకారులచేత డిపిఆర్‌ఓ శ్రీ ఎం. రామమూర్తి నెల్లూరులో రెండు రోజుల పాటు నాటకోత్సవాలు జరిపించారు. నాటక కళాభిమానులకు నిజంగా ఆరెండు రోజులూ పండుగ రోజులే! అవి నాటకాలు కావు - ప్రేక్షకులను సమ్మోహనపరచే అద్భుత కళారూపాలు; రసమయ రంగస్థల దృశ్య కావ్యాలు; చూపరులను చకితులను చేసి, ఆనందపారవశ్యంలో ఓలలాడించే కళామాయాజాలాలు.

కస్తూరిబా కళాక్షేత్రంలో జరిగిన ఈ ఉత్సవాలలో తొలిరోజు ( 17 తేది ) మాయాబజార్, 18 తేది కృష్ణ లీలలు నాటకాలు ప్రదర్శించారు. పౌరాణిక నాటకాలలో అంత ఆధునికతను చొప్పించి, ఎక్కడాపిసురు కల్గకుండా రంగస్థల మహేంద్రజాలం సృష్టించి, ప్రేక్షకులను కుర్చీలలో బొమ్మల మాదిరి కూర్చోబెట్టడం సురభి వారికే చెల్లింది.

లైటింగ్ విధానంలో వారిదైన ప్రత్యేక తరహాలో చాలావు సినిమా లో లాగే దృశ్యీకరించారు. రెప్ప పాటు కాలంలో దృశ్యాలు మారిపోతుంటాయి. నటీనటులు తెప్పరిల్లేలోగా తొలగుకు వెళుతూ లేరు. అతి సహజంగా అభినయిస్తూ "ఊలో"తో నటించారు పెళ్లి పాటంతో సహా! పద్యాలు పాడటంలో పాతవాళ్ళే వారు. నవ్యత, మాధుర్యం కలబోసుకున్నాయి. పద్యాలు మళ్ళీ మళ్ళీ వినాలనిపించేట్లున్నాయి. అద్భుత రసస్ఫురణ మట్టంతో కూడిన ఈ రెండు నాటకాలలో విద్యుత్ దీపాల సాయంతో వారు చేసిన " ట్రిక్స్" గొప్పవి.

**అడుగంటుతున్న కళారంగానికి ఆయువుపోశారు!**

మాయాబజారులో జనరంజకమైన ఘట్టాలలో ముఖ్యమైనవి దేవతాలలోనుంచి నారదుడు భూమిమీదకు దిగడం, ఘటోత్కచుని ఆకాశ విహారం, శశిరేఖ కొరకు వెదకడం, అభిమన్యు - ఘటోత్కచుల యుద్ధం అగ్ని జ్వాలలపై వర్షం కురిపించడం. ఇలా ఎన్నో రంగస్థల మహేంద్రజాల విన్యాసాలు.

కృష్ణలీలలు నాటకంలో పుట్టిటిలోని పసికందు నుంచి, కంసుని వధించే వరకూ కృష్ణుని ఎదుగుదలను రూపొందించి, నాటకంలో ఐదుమంది కృష్ణులను నటింపజేశారు. కృష్ణుని పాత్రలో ఈ ఐదుమందీ అత్యంతరమ్యంగా, సహజంగా నటించారు. చివరి 'కృష్ణ' పాత్ర నాటకానికే "హైలైట్". కాళీయ మర్దనం, గోవర్ధన గిరిని ఎత్తడం, వసుదేవుడు చెరసాలలోనుండి బయటపడి కృష్ణుని తీసుకుని యమునను దాటడం వంటి దృశ్యాలు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి.

పౌరాణిక నాటకాలకు నటీనటులను క్రొత్త ఒరవడిని చేకూర్చిన ఈ నాటకాల దర్శకుడు యస్. ఎ. శ్యామసుందర్ అభినందనీయుడు. నాటకీకరణలో చక్కని దృశ్యాలను ఎన్నుకుని, వాటిని

కొరవ 10 పేజీలో



సురభినాటకోత్సవాల సందర్భంగా ఎ. శ్యామ్ సుందర్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ కె. రాజా

## ఉత్తర క్రియలు



మాతాత

**సన్నారెడ్డి రామకృష్ణా రెడ్డి గారు**

పోతునాయుడు దిబ్బ

15.10.91 తేది స్వర్గస్థులైనారు

వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఉత్తర క్రియలు

27.10.91 తేది ఆదివారం శిలా ప్రతిష్ఠ

28.10.91 తేది సోమవారం శిలోద్యాపన

- బ్రాహ్మణ బియ్యాలు

పోతునాయుడు దిబ్బ గ్రామంలోని

మా స్వగృహములో జరుగును. బంధుమిత్రులు తెలియ

గోరుతాము.

**యానాటి సుబ్రహ్మణ్యం రెడ్డి**

**యానాటి హరనాథరెడ్డి**

**దువ్వూరు సంగీత**

# ఐస్ ఫ్యాక్టరీ నెల్లూరు నుంచి తరలించడం అవసరమా?

మద్రాసు బస్టాండు దగ్గరున్న ఐస్ ఫ్యాక్టరీని చీరాలకు తరలించడానికి నిర్ణయం చేసిందట. మత్స్యశాఖ దీన్ని తక్షణమే నిలిపాలని ఆచార్య పిసిరెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి పంపారు.

మద్రాసు బస్టాండు ప్రక్కనున్న ఈ ఐస్ ఫ్యాక్టరీ 40 ఏళ్ల క్రితం స్థాపించింది. నెల్లూరు తీరప్రాంతంనుంచి మత్స్యకారులు తెచ్చే రొయ్యలు,చేపలు చెడిపోకుండామద్రాసుకు రవాణా చేసే ఉద్దేశ్యంతో నెలకొల్పిన చిన్న పరిశ్రమ ఇది. మూడు నాలుగేళ్ల క్రితం వరకు కృష్ణా పట్నం రేవులోని బోట్లకు ఇదే జీవనాధారం. ఇటీవలికాలంలో నెల్లూరులో చాలా ప్రైవేటు ఐస్ ఫ్యాక్టరీలు వచ్చాయి. చేపలు, రొయ్యల పెంపకం విస్తారమయ్యే కొద్దీ ఈపరిశ్రమ

**సింహపురి**

సైతం విస్తరిస్తూపోతుంది. ప్రైవేటు రంగం వీటిని చేపట్టడం సహజంగానే దీనికి కష్టమైపోయింది. నష్టాలలో నడిచే పరిస్థితి వచ్చే సరికి తెలివిగా ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇచ్చేశారు. ఈ లోగా ఆ స్థలంలో కూరగాయల మార్కెట్ ప్రతిపాదన ఆచరణకు వచ్చేసింది. ఫ్యాక్టరీ ఖాళీచేయడం తప్పని సరైంది. భవనం కూడా మార్చినాటికి పగలగొట్టాలి. ఎటూ సరైన వ్యాపారం లేదు కాబట్టి, వ్యాపారావకాశాలు బాగా వున్న చీరాల రేవు తెనాలికి తరలించాలని అధికారుల ప్రయత్నం. అక్కడ భవనాలు కూడా రెడీగా వున్నాయట.

అసలే పరిశ్రమలు లేవని నెల్లూరీయులు దిగులు పడుతుంటే, వున్న పరిశ్రమను తరలించివేయడం అన్యాయం కదా? నిర్వహణ సక్రమంగా వుంటే, నెల్లూరులోనే దీనికి వ్యాపారం లేకుండా పోలేదు. చేపల పెంపకం విస్తారంగా వున్న ఇందుకూరుపేట, మైపాడు ప్రాంతాలలోగాని, నేడు రేవు గాబోతున్న కృష్ణపట్నంలోగాని దీన్ని

కొరవ 10 పేజీలో

## చదివిన వింత కూర చవి - శ్రీ కృష్ణదేవరాయులు!

శ్రీకృష్ణదేవరాయలు కవి దిగ్గజాలను పోషించి, వారి కృతులను స్వీకరించడమేగాక, తానూ ఆంధ్ర శారదకు అన్న ఆభూషణాన్ని తొడిగి చిరయశస్సు

**కవుల పలుకులు**

**రసిక్...**

నొందినవాడు "ఆముక్త మాల్యద" లో మాలదాసరి కథ అన్న ఒక ఉపాఖ్యానం వస్తు పరంగానూ, కథన పరంగానూ సదా గుర్తుండి పోయే ఉజ్జ్వల ఘట్టం. ఈ కథలో పరమ భాగవతోత్తముడైన ఒక మాలదాసరి అను దినమూ బ్రాహ్మవేళం మేలుకాంచి తనలో వారికి మూడు యోజనముల దవ్వున నున్న వైకుంఠుని ఆలయంబునకు వెళ్ళి మేలుకొలుపే


ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణుల రాక

ప్రఖ్యాత శస్త్ర చికిత్స నిపుణులు

**డా॥ జో. దేవదత్త M.S., F.R.A.C.S**

**రిటైర్ ప్రొఫెసరు ఇన్ సర్జరి (C.M.C హాస్పిటల్-రాయవెల్లూరు)**

నవంబరు 1,2 తేదీలలో నెల్లూరు పట్టణములోని బి.సి హాస్పిటల్(అమెరికన్ ఆసుపత్రి)కి విచ్చేయ మన్నారు. జీర్ణకోశ, ఉదరకోశ, గాల్ బ్లాడర్‌కు సంబంధించిన వ్యాధులు మరియు జనరల్ సర్జరీకి సంబంధించిన జబ్బులతో బాధపడు తున్నవారు ఈ అపూర్వ అవకాశాన్ని వినియోగించు కోవల్సిందిగా కోరుతున్నాము. శస్త్ర చికిత్స కొరకు వచ్చే రోగులు తమ పేర్లను నవంబరు 1వ తేదిలోగా ఈ క్రింది వారి వద్ద తెలిపి సంప్రదించండి.

**డా। దేవరాజు పూలా**

మెడికల్ సూపరెండెంట్ ,బి.సి హాస్పిటల్

రెబెక్కపిడర్ రోడ్, నెల్లూరు.2.

# మైకాగనుల మోక్షానికి గనులమంత్రి మనసు పెట్టడేమి?

నెల్లూరు జిల్లాలో మైకాగనులకు కేంద్రమైన గూడూరుకు కాని, కలిచేడు ప్రాంతానికి గాని గనుల మంత్రి ఎందుకు రావడం లేదని ఆ గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్రంలో, ఆమాట కొస్తే దేశంలోనే గూడూరు మైకాగనులు పేరు పొందాయి. ఇప్పుడు మైకా వ్యాపారం మృత ప్రాయమై జీవకళ కోల్పోయి వుండవచ్చుగాని; అమూతపడిన గనులలో, భూమి పొరలమధ్య కొన్ని కోట్ల రూపాయల ( డాలర్లు కూడా) విలువచేసే మైకా నిల్వలు నిక్షిప్తమై వున్నాయి. వాటిని వెలికి తీసే పరిస్థితులు మాత్రం లేవు. దశాబ్దాల తరబడి మైకాపై ఆధారపడిన ఈ గ్రామాల ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమై పోయింది. ఉద్యోగాలు లేకుండా పోయాయి. అభివృద్ధి అచూకీయే లేదు. ఒకప్పుడు నిత్యకళ్యాణం, పచ్చతోరణంగా; మైకాగనుల నుంచి వచ్చే సందడితో జీవకళ ఉట్టిపడుతుండిన గ్రామాలు నిరామయంగా , నిశ్శబ్దంగా వుండిపోతున్నాయి.

ఈ జిల్లావాసి గనుల మంత్రి అయ్యాడనగానే వీరు సంతోషపడ్డారు. గనులల సమస్యలు, వ్యాపార పారక బాధకాలు అధ్యయనం చేసి మంచం పట్టి వున్న ఈ రంగానికి వైద్యం చేసే అవకాశం ఏదైనా వుందోనని పరిశీలిస్తారని ఆశ పడ్డారు. కాని మాదాల జానకిరాం ఇప్పటికి ఐదారు సార్లు నెల్లూరు వచ్చినా ఒక్కసారీ మైకాగనులు సందర్శించలేదు; కార్మికులను కలువలేదు; యజమానులతో సంప్రదింపులుజరుపలేదు.

ఆయనకు మాపై కరుణకల్గలేదా లేక మైకారంగం తిరిగి జీవం పోసుకుంటుందన్న ఆశ ఆయనకు లేదా లేక ఇంకా తీరిక దొరక లేదా అని ప్రశ్నిస్తున్నారు.మైకా గనులున్న గ్రామీణులు. మంత్రిగారే ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలి!

## జిల్లావార్తలు

### కోవెరపాళెం రైతు సదస్సు

నెల్లూరు రైస్‌రీసర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో 18 తేది కోవెరపాళెంలో రైతు సదస్సు జరిగింది. ఈ సదస్సు ప్రత్యేకత - తిరుపతి వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థినులు దీన్ని నిర్వహించడం. సదస్సుతో పాటు వ్యవసాయ ప్రదర్శన కూడా జరిగింది. వరి , చెరకు,పండ్లు,కూరగాయల పంటలలో కొత్తరకాలు , ఆధునిక యజమాన్యపద్ధతుల నమూనాలు, రసాయనిక ఎరువులు, తెగుళ్ళ మందులు, పనిముట్లు. ప్రదర్శించారు. సదస్సును గ్రామమాజీ సర్పంచ్ శ్రీ తలమంచి సుబ్బయ్య ప్రారంభించారు.

రైతు సదస్సుకు సర్పంచ్ శ్రీ తలమంచి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. కాలేజి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి. రమణారెడ్డి, రైస్ బ్రీడర్ డాక్టర్ బి. చెంచురెడ్డి, అగ్రికల్చరల్ ఆఫీసర్లు శ్రీ ఎం. రవీంద్ర కుమారరెడ్డి, శ్రీ ఎం జయప్రకాశ్, శ్రీ రాజేంద్రప్రసాద్, రైతుల పక్షాన శ్రీ తలమంచి వెంకట శివయ్య, శ్రీమతి ఉల్యాం రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

60 మంది విద్యార్థినులు 5 నెలల పాటు గ్రామాలలోనే వుండి రైతులతో పాటు వ్యవసాయ నిర్వహణలో పాలుపంచుకొని, రైతుల సమస్యలను ప్రత్యక్షంగా అధ్యయనం చేశారట. ఈ పథకం ఎవరు ప్రవేశ పెట్టారోగాని, వారికి నిజంగా అభినందనలు చెప్పాలి !

### కావలి కళాప్రదర్శన

కావలి ఆర్ట్ అండ్‌క్రాఫ్ట్ క్లబ్ మల్లారెడ్డి భవనంలో కళా ప్రదర్శన నిర్వహించింది. జాతీయ బహుమతి పొందిన చిత్రకారుడు శ్రీ మధుసూదనరెడ్డి వేసిన తైలవర్ణచిత్రాలతో పాటు, జవహర్ భారతి విద్యార్థి సయ్యద్ జహీద్ చేతితో తయారుచేసిన కళాత్మక వస్తువులను ప్రదర్శించారు. ఇందులో బియ్యంగింజపై చెక్కిన బొమ్మలు; ఐస్‌క్రీం పుల్లలు, కొబ్బరి చిప్పలతో చేసిన కళాత్మక పరికరాలు వున్నాయి. విదేశీతపాలాబిళ్ళలు, నాణేలు, కరెన్సీనోట్లు కూడా ప్రదర్శన పెట్టారు.

ప్రదర్శనను శ్రీ గ్రంధియావాదిశెట్టి ప్రారంభించారు. తపాలాబిళ్ళల సేకరణలో మల్లిక్, నాణేల సేకరణలో శ్రీనివాసులు బహుమతులు పొందారు.

### రాపూరు ఎర్రచందనం

రాపూరు మండలం వెలుగొండ అడవులలో స్మగ్లింగ్‌కు సిద్ధం చేసి పెట్టివుండిన 47 రక్తచందనం దుంగలను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీ పి.కమలహసనయ్య పట్టుకున్నారు. వీటి విలువ సుమారు లక్షరూపాయలు ; టన్నుబరువున్నాయట.

### కలిచేడులారీబోల్తా

సైదాపురం మండలం కలిచేడులో 22 తేది ఉదయం ఒక లారీ బోల్తా పడి గుంటపాడు పెంచలయ్య అనే యువకుడు మరణించాడు. ఐదు మందికి మంచి దెబ్బలు. మైకా దుగ్గు తీసుకొని నెల్లూరు వచ్చేటప్పుడు ఈ ప్రమాదం జరిగింది.

కొరవ 7 పేజిలో


దిగ్విజయంగా ఆరు సంవత్సరాలు నిండి ఏడవ సంవత్సరంలో అడుగిడిన శుభ సందర్భంలో మా పురోభివృద్ధికి కారకులైన – మీ ఆదరాభిమానాలకు, సహాయ సహకారాలకు, సలహాలకు కృతజ్ఞతలు తెలుపుతూ

మా శుభాకాంక్షలు

మద్రాసులో మీ ఇంట భోజనాన్ని మరిపించే ఆంధ్రశాకాహార భోజనానికి, మరీ మరీ నెల్లూరు వారి పసందైన వంటకాలకు అచిర కాలంలోనే తనదైన ప్రత్యేకతను సంతరించు కొన్న

నిర్మల వెజిటేరియన్ హోటల్

174, గోవిందప్ప నాయకన్ స్ట్రీట్

మద్రాసు 600 001

ఆగమనాభిలాషులు : పోలంరెడ్డి రఘునాథరెడ్డి – కోడూరు మధుసూదనరెడ్డి

# తెలుగు సినిమా షష్టి పూర్తికి రాజకీయాలతో స్పృష్టి?

తొలి తెలుగు టాకీ అంకురార్పణ జరిగి అరవైఏళ్ళు అవుతున్న సందర్భంగా షష్ఠ్యుత్సవ వేడుకలు వైభవోపేతంగా జరుగుతాయని సినిమా పెద్దలు ప్రకటించారు. ఆదిలో కొన్ని హడావిడి జరిగింది కూడా. కాని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ వివాదాల్లో పలు విమర్శలు ఎదుర్కొంటోంది. మరోవంక ఆంధ్రప్రదేశ్ తెలుగు చిత్ర పరిశ్రమాభివృద్ధి సమితికార్య నిర్వాహణ విధానంపై పరిశ్రమలో వివాదం తలెత్తింది. ఈ పరిస్థితులలో షష్టిపూర్తితో ఘనంగా నిర్వహించవలసిన ఈ వేడుకలు ఎంత మాత్రం జరుగుతాయో అన్న సందేహం చాలామంది తెలుగు చిత్ర ప్రముఖులలో కలిగింది. మనవాళ్ళు అరవైలోకొచ్చారు అనే బిరుదును సార్థకం చేసుకుంటారేమో వేచి చూడాలి.

### తారలకు రాజకీయాలు వద్దనిరాధిక సలహా

" రాజకీయ పార్టీల తరఫున ప్రచారం చేయవద్దని నేను నగతారలకైనా సలహా ఇస్తాను. " అంది రాధిక. ఇటీవలం ఆమె 1989లో ద్రావిడ మున్నేత్రకళగం తరఫున విపరీతంగా ప్రచారం చేసింది. తమిళనాడులో వాడవాడలా పర్యటించింది. కరుణానిధి ఆమె మెచ్చుకున్నాడు. ఆ తర్వాత ఆయనే మొట్టికాయ వేశాడు. డి.ఎం.కె గెలిచినప్పుడు సినిమా తారగా తానెంతో బిజీ అవుతానని రాధిక ఆశించిందిపాపం. కాని, ఆమెకు సినిమా బుక్కింగ్‌లు తగ్గిపోయాయి. డి.ఎం.కె పార్టీలోని వారు నిర్మించిన చిత్రాలలోనే ఆమెకు అవకాశాలు లభించలేదు. " ఈ రాజకీయవేత్తలు పెరుగుటాక తెప్పకు నిప్పంటించే తెగకు చెందినవారు." అంటుందామె. అందుకే ఆమె గత్యంతరం లేక లండన్ వాసియైన 40 ఏళ్ళ ఆంగ్లేయుడ్ని పెళ్ళాడింది. "రాజకీయాలలో పాల్గొనే తారలకు నాజీవితం ఒక గుణపాఠం కాగలదు. "


**పొగతోటలో ఇల్లు అమ్మకం**

నెల్లూరు పొగతోట లో రామన సీసీ కాంప్లెక్స్ కు పక్కన ఇంటి నం. 16/978 గల ఇల్లు, స్థలము, కట్టుబడి తో సహా (స్థలము 75 అంకణములు, కట్టుబడి 40 అంకణములు) అమ్మబడును.

వివరములకు ఈ క్రింది అడ్రసులో సంప్రదించండి

- K.Chandra Sekhar
S/o K.Ramakrishna Murthy
117, St Mary's Road
(Near Adayar Gate Hotel)
Alwarpet
Madras - 600 018
Phone : 451754


అని ఇప్పుడు తారలకు పరిశ్రమకుని ప్రతి తారతోనూ చెప్తోంది!

## మద్రాసు సినిమా వార్తలు

### మాలాశ్రీ మిడిసిపాటు

చెప్పలేని చోట అమురవు తెచ్చే మహోన్నతమైన నట్లు తెలుగునటి మాలాశ్రీ కన్నడంలో టీటి హీరోయిన్ అయిపోయింది. " నా పక్కన ఒక కోతిని హీరోగా వేసినా పిక్చర్ సూపర్ హిట్ అవుతుంది. నేను చిత్రంలో ఉంటే చాలు దర్శకుడెవరు, నిర్మాత ఎవరు, బ్యానర్ ఏమిటి ఈ విషయాలు ప్రేక్షకులెవరూ పట్టించుకోరు 'రామాచారి' చిత్రంలో నేను హీరోయిన్ కాకపోతే హీరో రవిచంద్రన్ గతి ఏమై ఉండేది?" అని మాలాశ్రీ ప్రగల్భాలు పలుకుతోంది. ఆమెను కన్నడ సినిమా ప్రాతినిధ్యం లేడీ అమితాబ్, లేడీ రజనీకాంత్ ' అని

కొరవ 10 పేజిలో

# భారీనిర్మాతల లోబడ్జెట్ చిత్రం

పి. అశ్వనీదత్, కె. దేవీ వరప్రసాద్, టి. త్రివిక్రమరావులు గతంలో చిరంజీవి, బాలకృష్ణలతో భారీ బడ్జెట్ చిత్రాలు నిర్మించారు. ఇప్పుడు ఈ ముగ్గురూ కలిసి దాసరి నారాయణరావు దర్శకత్వంలో " అమ్మ రాజీనామా " అనే లో బడ్జెట్ చిత్రాన్ని తీయడం యావత్ చిత్ర పరిశ్రమకు విస్మయం గొల్పింది. క్రమ క్రమంగా మరి కొందరు భారీ చిత్ర నిర్మాతలు కూడా ఇలా లోబడ్జెట్ చిత్రాల నిర్మాణానికి పూనుకున్నా మనం ఆశ్చర్యపోనక్కర్లేదు. నేడు భారీ చిత్రాలు యావరేజ్‌గా ఆడినా కొనుగోలు దారులకు ఏమీ మిగలడం లేదు. ఇటువైపు భారీ చిత్రాలను కొనేందుకు డిస్ట్రిబ్యూటర్లు కొనడానికి వాళ్ళు ఏ మాత్రం ఉత్సాహం చూపించడంలేదు.

### దాస్ కన్నడ చిత్రం

కె.ఎస్.ఆర్ దాస్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కన్నడంలో తయారైన " శివనాగు" ఫాంటసీ చిత్రాన్ని ప్రముఖ పంపిణీ సంస్థ శ్రీ వెంకట కృష్ణఫిలిమ్స్ అధినేత ఆనం గోపాలకృష్ణారెడ్డి తెలుగులో డబ్ చేస్తున్నారు.


**నిప్పో స్పెషల్**

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటా ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘ కాలం మన్నుతుంది.




**నిప్పో**

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది

## సురభి

(4పేజి కొరవ)

రంగస్థలంపై రసరమ్యంగా ఆవిష్కరించి కరతాళంతో పరుగులు తీయించిన శ్యామ్ సుందర్ ఉదా శ్రీ గొప్పది. రెండు నాటకాలలోనూ కృష్ణపాత్రను ధరించిన యస్. ఎ. జమున నటన అత్యద్భుతం.

సురభివారి బృందానికే ఆమె గొప్ప " ఎస్సెట్" సురభి వారికున్నటువంటి ఘ్యాతి నాటకంలోని నటీనట బృందం .వారిలో ప్రతిఒక్కరూ సాంకేతిక నిపుణులే. కర్టెన్లు కట్టడం దగ్గర్నుంచి, లైటింగ్ మార్పు వరకూ వారే. హార్మోనియం, తబలా వంటి వాద్యాలను వాయించడం మొదలు, మేకప్ వేయడం అన్నీ వారే! అంతవేగవంతమైన ప్రదర్శనలో ఎక్కడా ఏ పొరపాటూ రాదు. అదే సురభి వారి గొప్పదనం.

జిల్లా సాంస్కృతిక మండలి తరపున ప్రదర్శింపబడిన ఈ రెండు మహత్తర నాటకాలు మన పాత పక్కి నాటకనే మాజాల వారికి నవ్యార్తి దాయకాలు. జిల్లా కలెక్టర్ శ్రీ కె.రాజా, రంగస్థల మహేంద్ర జాలికుడై ,సురభి వారి కీర్తి ప్రతిష్టంకు ప్రాణదీపమైన శ్రీ యస్.ఎ . శ్యామ్ సుందర్‌ను సన్మానించగా;కళాకేంద్రం తరపునా, నెల్లూరులోని వివిధ నాటక, కళాసంస్థలు సురభి బృందంలోని ప్రతి కళాకారుడినీ సన్మానించాయి. ఆఖరికి పురిటికందును కూడా మరచిపోకుండా వేదికపై గౌరవించారు నిర్వాహకులు. జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి శ్రీ ఎం. రామమూర్తిగారి కృషి ఈ సందర్భంగా అభినందించదగినది. రెండు గొప్ప నాటకాలను నెల్లూరీయులకు అందించిన జిల్లా సాంస్కృతిక మండలి అడుగంటుతున్న అరుదైన కళలకు ఆయువు పోసింది.

## సింహపురి

(4పేజికొరవ)

పునఃస్థాపిస్తే జిల్లాకు పరిశ్రమ నిలుస్తుంది; లాభాలు వస్తాయి. రైతులకు ఉపయోగపడుతుంది.

## ఫారెస్ట్ ఉద్యోగుల ధర్నా హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం తరపున నవంబర్ 25 తేది హైదరాబాద్‌లోని కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని. ఐక్యవేదిక అధ్యక్షుడు శ్రీ బి. రాదయ్య హెచ్చరిస్తున్నాడు. బోనస్ చెల్లింపు, ప్రమోషన్లు, డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు జీత భత్యాల చెల్లింపు వంటి సమస్యలు అపరిష్కృతంగా వున్నందువల్ల ఈ ఉద్యమం తలపెడుతున్నారట.

## కవుల పలుకులు

(4పేజి కొరవ)

యుండి మంగళ కైశికీ గీతముంతో వాత్సల్యముంతో దేవుని మెప్పించి. భక్తులిచ్చిన ప్రసాదము స్వీకరించి తిరిగి యిల్లు చేరుకొనే వాడు. ఇదీ ఆయన నిత్య క్రమము.

ఒక నాటి అర్ధరాత్రి పల్లి మూలంగా భయ పడిన కోడి కొక్కొరొ కోయనడం, దాసరి తన నిత్య వ్రతమునకు ప్రొద్దైనదని యిల్లువెడలి త్రోవలో మరులుతీగ మెట్టడం, ఆ చీకట్లో దారి తప్పి అలా నడుస్తూ ఒక బ్రహ్మాండమైన మఱ్ఱి చెట్టు క్రింద తగిన ఆహారానికై కాచు కొని యున్న బ్రహ్మరాక్షసుని కంట బడడం, ప్రాణ రక్షణకై మొదట పోరాడి, ఓడి, కట్టు పడడమూ జరుగుతుంది.

దాసరికి తాను బ్రహ్మ రాక్షసుని ఆహారంగా మారనున్నాననే భయం కలుగ లేదుగాని, ఆరోజు జరుగ వలసిన తన గాన కైంకర్యానికి భంగం కలుగు తున్నదన్న దిగులు పట్టుకొన్నది. అవింత లో బ్రహ్మ రాక్షసుని ఉద్దేశించి "తనకు ప్రాణభయం లేదని, ఈ ప్రాణము ఎప్పుడైనా గుటుక్కు మనవలసిందేనని, తనమేను మేసి ఇంకొక ప్రాణి సంతసించడము తనకూ సంతోషమేనని చెబుతూ, సవి నరంగా సుదీర్ఘంగా మానవులకు, దానవు లకు, దేవతలకు గల తేడాను తెలియ పలుకుతూ, హింసతో కూడుకొన్న దురి తాహారం నీకు తుట్ట తుదకు నరక లోక ప్రాప్తి కలిగించేదే అంటూ హిత బోధకు పూను కొంటాడు.

అది విని, ఆ బ్రహ్మరాక్షసుడు "కహ కహ " నవ్వి, మా చదవని చదువులెవ్? మాపఠించని శృతులెవ్? నీ చదువులతో మమ్మొర్చి చంపకు. నిద్రాహారాలు మాని కొని చదివినేను సాధించిన దేమిటి? నీచదువుల అర్థ వాదపుల సత్యాలు విని మోస పోయే వాళ్లే కాను నేను. ఈ చదువులు నీవు నా దగ్గర చదవ నారంభిస్తే నేను మెచ్చు కుంటానను కొన్నావో, ఏమో? అదేం కుదరదు. ఒక వేళ మెచ్చు కుంటే ఆ మెప్పు యిలా వుంటుంది. - ఈ చదివిన వింత కూర చవి బాగుండే. వాలినంత పట్టుక రండి అని - అర్థమైనది కదా అని దాసరికి బదులిస్తాడు.

ఈ పట్టున, అంత బీభత్స సన్ని వేశంలో రాయల వారు " చదివిన వింత కూర చవి " అన్న వింత గొలిపే మాట వాడి, కావ్యం చదివే వాడి ఎదలో నవ్వు పుట్టించి, ఆ నవ్వు మాటున, ఒక గంభీర మైన సత్యాన్ని స్ఫురింప జేస్తున్నాడు. ఆ సత్యమది - "నకనకలాడుతోన్న స్వార్థ రాక్షసి జిహ్వకలు. బలిపశువుగా మారుతోన్న విబుధుడు ఒక "చదివిన వింత కూర ". ★

## జమీన్ రైతు చందా

సంవత్సర చందా - రూ 75-00
ఆరునెలలకు - రూ 40 -00
విడి ప్రతి - రూ 1-50


### The Bharat Heavy Plate&Vessels Employees Co-operative House Building Society Ltd

(Regd. No. B. 1445)
BHPV (p.o)
VISAKHAPATNAM - 530 012

**EMPANELMENT OF CLASS - I CONTRACTORS**

BHPV Employees Co-operative House Building Society will be shortly executing Phase-II Housing Project comprising of approximately 500 houses at SUJATHA NAGAR near China Mushidivada Village, Pendurthi Mandalam, Visakhapatnam District, Andhra Pradesh. Approximate cost of the Project is **Rs.10 Crores.**

Interested Class-I Contractors having experience in similar housing projects of a total cost of not less than Rs. 2 Crores may send their requests for empanelment with the Society by paying a non-refundable amount of Rs. 2000./ (Rupees two thousands only) by means of a Demand Draft drawn in favour of the Society along with their details of resources & machinery available, list of works executed in the last five years and list of works on hand, within 15 days of publication of this advertisement.

Contractors having experience in the construction of RCC overhead water tanks and pipe laying for water services are also requested to empanel themselves with the Society within 15 days of this advertisement giving their past experience and by paying a non-refundable amount of Rs.500/- (Rupees five hundreds only) by means of a Demand Draft drawn in favour of the Society.

D. VARADA REDDY
PRESIDENT




## శ్రద్ధాంజలి

## శ్రీమతి గాలి ధనలక్ష్మి

1982 అక్టోబరు 8 తేది మమ్ములనందరినీ దుఃఖసాగరమున ముంచి దివంగతురాలై 28.10.91 తేదికి తొమ్మిది సంవత్సరాలు నిండినవి.
తొమ్మిదవ వర్ధంతి సందర్భంలో శ్రద్ధాంజలి ఘటిస్తూ -

| | |
|---|---|
| గాలి వెంకటప్పనాయుడు, భర్త | గాలి రవిశంకర్ (కుమారుడు) |
| వేలమూరు రామకృష్ణప్రసాద్–తమ్ముడు (Lecturer, N.B.K.R. IST.) | గాలి రవీంద్ర (కుమారుడు) |
| | గాలి నారాయణ స్వామి (మరిది) |
| వేలమూరు జ్ఞాన ప్రసూనాంబ (కుమార్తె) | గాలి మాధవయ్య నాయుడు (మరిది) |
| బట్టేపాటి వెంగమాంబ (కుమార్తె) | బట్టేపాటి మహేంద్ర (అల్లుడు) |

మరియు

**Hotel R.R.R, Near Uma Talkies, Gandhi Square, Mysore**

యాజమాన్యం మరియు సిబ్బంది

**Hotel R.R.R. , Gandhi Square, Mysore**

# హాస్యం బాగా పండింది, శృంగారం శృతి మించింది

# ఇంట్లో పిల్లి-వీధిలో పులి

మన సమాజంలో తరచూ కనిపిస్తున్న రెండు రకాల భార్యాభర్తల్ని ఈ చిత్రంలో హాస్య ధోరణి లో చూపారు. ఒక వైన్ డిస్టిలరీ కంపెనీ యజమాని పురుషోత్తమ రావు ( చంద్రమోహన్ ) ఇంట్లో తన భార్యదేవికారాణి ( అంజన) ముందుపిల్లి. అంటే ఆమె ఆడించినట్టంతా ఆడుతుంటాడు. భార్యఅంటే అతనికి హడల్. ఇలాంటిపురుషోత్తమరావు అనే భర్త తనకంపెనీలోని పనివారిముందుపులి. ఆయనంటే పనివారికి హడల్. ఈ చిత్రం లో వున్న రెండో రకం భార్యాభర్తలు శివరాం ( సురేష్ ) లక్ష్మి ( యమున) శివరాం అంటే లక్ష్మిగజ గజ వణికిపోతుంది. లక్ష్మిని పనిమనిషి కన్నాహీనంగా చూస్తూవుంటాడు శివరాం.ఇదీ ఈ చిత్రంలో వున్న రెండు దాంపత్యాంతీరు తెన్నులు.

శివరాం పురుషోత్తమరావు. కంపెనీలో పనిచేస్తుంటాడు. అనుకోని పరిస్థితుల్లో పురుషోత్తం ఇంట్లో పిల్లి అన్న విషయం శివరాం కు తెలుస్తుంది. పురుషోత్తమరావు తనదీనావస్తను శివరాంకు చెప్పుకొని, తన భార్యను లొంగతీసుకునే మార్గం బోధించమని ప్రాధేయపడతాడు. శివరాం కొన్ని మార్గాలు చెప్తాడు. వాటిని

చిత్రసమీక్ష

❄

గ్రిద్దలూరు గోపాలరావు

పురుషోత్తమరావు తన భార్యమీద ప్రయోగిస్తాడు. కాని ఫలితం వుండదు. తన భర్తను తనమీద కు శివరాం దండెత్తిస్తున్నాడన్న విషయం దేవికారాణి తెలుసుకొని, శివరాం ను ఎదురుదెబ్బ తీస్తుంది. శివరాం భార్యకు,తన భర్తను ఎలా లొంగతీసుకోవాలో బాగానూరిపోస్తుంది. లక్ష్మి శివరాం మీద ఆ సూత్రాలు ప్రయోగిస్తుంది. ఇలాదెబ్బలు, ఎదురుదెబ్బలతో సాగుతూ పతాక స్థాయికి చేరుకుంటుంది వెంకట్ వ్రాసినకథ చివరన ఒక బాబాయిద్వారా ఈ రెండు రకాల దంపతులు కళ్ళు తెరుచుకుంటారు. భార్యాభర్తలు ఒకరినొకరు అర్థంచేసుకొని, ఒకరిపై ఒకరు అధికారం చెలాయించకుండా చిలకాగోరింకల్లా అన్యోన్యంగా కలిసిమెలిసివుండాలని తెలుసుకొంటారు.

భర్తలను వేధించే గయ్యాళిభార్యలు, భార్యలపై అధికారంచెలాయించే కసాయి భర్తలు, వున్న సినిమాలు ఇదివరకు కొన్ని వచ్చాయి. ఈ చిత్రంలోని ఈ రెండురకాల దంపతులను దర్శకుడు పి.యన్. రామచంద్ర రావు హాస్య ధోరణిలో నడిపించాడు. ఈ పాత్రలకుతోడు గా అటెండరుగా నటించిన బ్రహ్మానందంబాబాయిగా నటించిన వేలు హాస్యరసంపుష్టిగా అందించాడు.

పురుషోత్తమరావు. శివరాం బోధనలు విని భార్యను లొంగతీసుకునేందుకు ప్రయోగించిన సూత్రాలు విఫలం కావటం, అతని భార్య మరింత రెచ్చిపోవటం ఇవిహాస్యానికి బాగా ఉపయోగించాయి. మొత్తం మీద చిత్రం కవ్విస్తూ, నవ్విస్తూ కుషీగా సాగింది.

సురేష్ . యమున లమీద చిత్రీకరించిన డ్యూయట్లు, బాత్‌రూం సన్నివేశాల్లో శృంగారం కాస్త శృతి మించింది. సురేష్ యమునలు చలాకీగా నటించారు. చంద్రమోహన్ అందరినీ అధిగమించాడు నటనలో

దివాకర్ బాబు మాటలు కొన్ని చోట్ల బాగున్నాయి. సిరివెన్నెల పాటలు, శంకర్ గణేష్ సంగీతం అంతగా రుచించలేదు.


## టెలిఫోన్ నంబరు మార్పు

నెల్లూరు పట్టణములోని బి.సి. హాస్పటల్ (అమెరికన్ హాస్పిటల్)

టెలిఫోను నంబరు 15.10.91 తేది నుండి మారింది.

| పాతనంబరు | కొత్త నంబరు |
| --- | --- |
| 23423 | 27207 |

Dr. దేవరాజు పూలా మెడికల్ సూపరింటెండెంట్

బి.సి. హాస్పిటల్, నెల్లూరు.



## ఇండ్లస్థలం అమ్మబడు

బాలాజీనగర్ మెయిన్ రోడ్ రైస్ మి ు దగ్గరగా

50 అంకణముల ఖాళీ స్థలం అమ్మబడును.

వివరములకు

23/1227/13 Sodhan Nagar,

Near R.T.C. Bus Stand, Nellore - 3:

ఫోన్ : 24433


## సినిమా

(9 పేజీ కొరవ)

బిరుదులు తగిలించి, ఆకాశంలో పెట్టేశారు. దానితో ఈమెతన రేటును రోజుకు లక్షరూపాయలు లేక పదిరోజుల కాల్ షీట్‌కు పదిమిరి లక్షల రూపాయల చొప్పున పెంచేసింది. అది చాలదన్నట్లు కన్నడంలో చిత్రాలు తీయడానికి ఉపక్రమించిన తెలుగు నిర్మాతలు సత్వరంగా ఈమె కాల్ షీట్లు సంపాదించడం కోసం ఈమె రేటును మరింత పెంచేశారు. దానితో ఇతర తారలు కూడా ఎక్కువ రేటును తెలుగు నిర్మాతల వద్ద డిమాండ్ చేయసాగారు. ఈ విపరీతానికి కన్నడ చిత్రనిర్మాతలు కలవరపడిపోయారు. " వీళ్ళంతా అక్కడ తెలుగు సినిమారంగాన్ని అధ్వాన్నం చేసి కన్నడ చిత్ర రంగాన్ని కూడా పాడు చేయడానికి ఇక్కడ కర్నాటక పై దాడి చేశారు. " అని వాళ్ళంతా కలిసి నిరసన ప్రకటిస్తూ, 'కన్నడ రంగ ఐక్యత 'పేరుతో ఒక ఉద్యమాన్ని లేవ దానికి సంసిద్ధులయ్యారు. పైనాన్షియర్స్‌మీద, కొనుగోలుదారులమీద, థియేటర్ల మీద ఆంక్షలు పెడుతూ తారి అస్త్రాన్ని సంధించారు. తెలుగు నిర్మాతల కన్నడ చిత్రాలలో నటించే తారలను, సాంకేతిక నిపుణులను దూరంగా ఉంచడానికి ఆలోచిస్తున్నారట. మొత్తంమీద కన్నడ చిత్ర నిర్మాతలలో ఐక్యత ఉంది. వాళ్ళేం తలచుకున్నా సాధిస్తారు.

✷


### శ్రీ సాయి జ్యోతి షాలయం

జాతకం, హస్తసాముద్రికము, వాస్తు,ప్రశ్న ముహూర్తములకు సంప్రదించండి.

టైలరింగు, ఎంబ్రాయిడరి, ఫ్లోరా ఎంబ్రాయిడరి నేర్పబడును.

శ్రీ సాయి కుట్టు పని పాఠశాల 16/147 , మధ్యనతివారి వీధి, 2వ సందు ( పెద్ద పోస్టాఫీసు ఎదురు వీధి )

నెల్లూరు - 524001



## NOTICE

IN THE COURT OF THE MOTOR VEHICLE ACCIDENTS CLAIMS TRIBUNAL CUM ADDL. DIST. JUDGE, R.R. DIST. AT SAROORNAGAR / HYDERABAD.

O.P.No. 740 of 1989

Between:

D. Balraj ........Petitioner.

And

Chandra Mouli & another ......... Respondents

To,

M.chandra Mouli,

S/o Notknown

Occ: Lorry Owner , bearing No.

ABK 8235

R/o H.No. 25/111,

Saraswathinagar, Nellore.

The above named petitioner filed the above claim for compensation of Rs. 1,00,000/- with interest against you, and the same is posted to 8.11.1991 for your appearance; Failure to appear on the said day. the matter will be decided ex-parte.

(BY THE ORDER OF THE COURT )

D. Jaipal Reddy

S.Madhusudhan Reddy

Advocates, Ibrahimpatnam, Ranga Reddy District.



## CHANGE OF NAME

IMr M. Venkata Ramanaiah S/o. Nalla kondaiah, B.A., Junior Assistant, Z.P.P. High School, Marripadu, Nellore District, shall hence forth be known as M. Raman Rao.

Station: Marripadu

Date: 21.10.91

Sd. MV Rama naiah

Address:

M.V. Ramanaiah,

Junior Asst.

Z.P.P. High School,

Marripadu(SO) 524312

Nellore - Dt.



ప్రియా సిమెంట్ వినియోగదారులకు శుభవార్త!

కంప్యూటర్ టెక్నిక్‌తో త్రిప్రాసెస్‌లో గట్టిదనం, నాణ్యత, పొదుపుగల సిమెంట్ తయారు చేసిన నిర్మాతలుగా పేరు పొందిన

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్‌వారు

ఇప్పుడు ఎక్కువ గట్టిదనం చాలా పటిష్టమైన నిర్మాణానికి

43 గ్రేడ్ సిమెంట్

ఉత్పత్తి చేసి అమ్మకాలు మొదలుపెట్టారు.

వినియోగదారులకు ఖర్చుపెట్టిన ప్రతి రూపాయికి పూర్తివిలువ యివ్వగలిగింది ప్రియా సిమెంట్ మాత్రమే.

సాధారణ పోర్టులాండ్ సిమెంట్ 43 గ్రేడ్

అంటే మరింత గట్టిదనం! మరింత పొదుపు! మరింత నాణ్యత!



సిమెంట్ రంగంలో రారాజు

ప్రియా సిమెంట్

Priyadarshini Cement Ltd.

RAJBHAVAN ROAD, HYDERABAD - 500 482

# కొన్ని నిజాలు చెప్పడానికి వివరణ అవసరం లేదు !

# కళ్ళతో చూస్తే చాలు

నిజం తెలుసు కోవడానికి వందమాటలు
వినడం కంటే, ఒక్క కంటిచూపు చాలు.
వాణి పంచాంగం క్యాలెండర్ల
విషయంలో ఈ లోకోక్తి నూటికి
నూరు పాళ్లు నిజం !
ప్రింటింగ్ అందం చూడండి,
పంచాంగం శాస్త్రీయత చూడండి,
అక్షరాల పొందిక చూడండి,

అన్నిటికీ మించి ధర చూడండి,
ఖచ్చితమైన సరఫరా కూడా చూడండి !
ఎందులోనైనా మాతో పోటీపడే
మాతో సరితూగే వారున్నారేమో చెప్పండి !
గత ఎనిమిదేళ్లుగా వాణి క్యాలెండర్
వాడుతున్న లక్షలాది
తెలుగు పౌరులను అడగండి!

## అన్నీ మీకే తెలుస్తాయి.

## 1992 January జనవరి

| ఆది | ఉదయం | అస్తమయం |
|---|---|---|
| 10 | 6.32 | 5.28 |
| 20 | 6.28 | 5.34 |
| 30 | 6.23 | 5.37 |

| SUN ఆది | MON సోమ | TUE మంగళ | WED బుధ | THU గురు | FRI శుక్ర | SAT శని |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | ● 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| ○ 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | Safety can Save you |

మీకు కావలసిన క్యాలెండర్ల వివరాలతో ఈ రోజే సంప్రదించండి. ఏడాది పొడుగునా సంతోష పడే మంచి నిర్ణయం తీసుకోండి !

# వాణి ప్రింటింగ్ వర్క్స్

మధ్యపతి వారివీధి, నెల్లూరు 524001
ఫోన్ : 25550, 28876

ఆంధ్రప్రదేశ్‌లో కంప్యూటరైజ్‌డ్ కంపోజింగ్, ఆఫ్ సెట్ ముద్రణలతో పంచాగం క్యాలెండర్లు ప్రచురించిన తొలి సంస్థమాదే !

Edited, Printed and Published by N.Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books Pvt, Ltd, Nellore